జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :132 పేజీలు 8 వెల : 5 శనివారం 14 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489





2లో..

## హసీనా అప్పగింతను కోరతాం: బీఎన్‌పీ



2లో..

## రహ్మాన్ విజయం..

### ప్రజల విశ్వాసానికి చిహ్నం

ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది.



2లో..

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం



2లో..

## 19 నుంచి శుభముహూర్త కాలం

ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు



“ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలా?ఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలా?జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు.

గుంటూరు నుంచి విజయవాడకు 6 గంటలా?

## ప్రజలు నరకం అనుభవించాలా?

అమరావతి: రాజకీయాల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని ఏపీ సీఎం చంద్రబాబు (జష్ట్రుఅనత్ఝుఎబ) ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వరస్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం.

**హెరిటేజ్‌కు ఏం సంబంధం?**

తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధం?ప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన” అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



2లో..

# పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించాలి

గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు పునరావృతం కారాదు

శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణను వర్చువల్‌గా ప్రారంభించిన పవన్

మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు..



2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం

కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం

ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు.

# సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం

అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం

బిఆర్‌ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం

డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్

750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం

మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది.



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాదారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్‌ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప

మిగతా 2లో



## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స

బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్

నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది’ అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?’అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం.

2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు



అమరావతి: దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పవన్ కల్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు పవన్ కల్యాణ్..శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతామని.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



అమరావతి: ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ. 8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ. 700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ. 7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ. 1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం



ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోరాడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## అడ్డంగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి

### మండిపడ్డ టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

అమరావతి:మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేసే ఓ క్రిమినల్ అంబటి రాంబాబు అంటూ్గ ÷ర్ అయ్యారు. అన్ని వర్గాల ప్రజలను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని మండిపడ్డారు. అరాచక శక్తులకు కులం కార్డు తీసే అర్హత లేదన్నారు.బీసీలు, ఆర్యవైశ్యులను అడ్డగోలుగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి రాంబాబు' అని అనురాధ విమర్శించారు. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాపులతో పాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిందే కాకుండా తగ్గేదేలే అంటూ సైగలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసే రాంబాబుకు.. కుటుంబ సభ్యులు ఆనాడే గడ్డిపెట్టి ఉంటే, నేడు వారు రో÷-డడెక్కాల్సిన పని ఉండేది కాదని పంచుమర్తి అనురాధ హితవుపలికారు. కాపులు తాగుబోతులంటూ అంబటి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా అనురాధ మీడియాకు వినిపించారు.

## సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

**పోర్టుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం**

**అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి**

అమరావతి: జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు.

## 19 నుంచి శుభముహూర్త కాలం

### ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు



కాకినాడ: ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

## రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

న్యూఢిల్లీ: భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ. 10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి.

## హసీనా అప్పగింతను కోరతాం: బీఎన్‌పీ

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ను తమకు అప్పగించాలని కోరతామని బీఎన్‌పీవెల్లడించింది. "ఇది రెండు దేశాల విదేశాంగ శాఖలు నిర్ణయించాల్సిన అంశం. విచారణ ఎదుర్కొనేందుకు ఆమెను స్వదేశానికి పంపించాలని భారత ప్రభుత్వాన్ని కోరతాం" అని ఆ పార్టీ ప్రతినిధి సలాహుద్దీన్ అహ్మద్ అన్నారు.విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పదవి వీడిన షేక్ హసీనా.. 2024 ఆగస్టు నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుల్లో స్వదేశంలోని 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఆమెకు మరణ శిక్ష విధించింది. వేరే ఇతర కేసుల్లోనూ ఆమెకు శిక్షలు పడ్డాయి. గతంలోనూ ఆమె అప్పగింతకు సంబంధించి అభ్యర్థనలు వచ్చాయి. హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థనను పరిశీలిస్తున్నామని భారత్ ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. గురువారం జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీ విజయం సాధించింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలోనే హసీనా గురించి ఆ పార్టీ స్పందించింది.

## రహ్మాన్ విజయం.. ప్రజల విశ్వాసానికి చిహ్నం: బంగ్లా ఫలితాలపై మోదీ పోస్ట్

బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించింది. ఈ ఫలితాలపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్పందిస్తూ రహ్మాన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బంగ్లా (దీుఅస్త్రశ్రీుఎవంష్ట్ర)లో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మోదీ (్రవీ వీశీఎఱ) హామీ ఇచ్చారు."బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్ (ఖుతీఱనబవ ఞుష్త్రఖుఱ)కు అభినందనలు. మీ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకువెళ్లేందుకు మీతో (తారిఖ్ నేతృత్వంలోని ప్రభుత్వం) కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాం" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.బంగ్లాదేశ్ ఎన్నికలు.. బీఎన్‌పీ విజయం299 పార్లమెంట్ స్థానాలు ఉన్న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 150 మంది సభ్యుల సంఖ్యాబలం అవసరం. తాజా ఎన్నికల ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్లు బీఎన్‌పీ ప్రకటించింది. 70 సీట్లకు పరిమితమైన జమాత్-ఏ-ఇస్లామీ పార్టీ ఓటమిని అంగీకరించింది. బీఎన్‌పీ నాయకుడు తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అవినీతి కేసుల నేపథ్యంలో 17 ఏళ్ల క్రితం దేశం నుంచి వెళ్లిపోయిన రహ్మాన్ ఇటీవలే బంగ్లాదేశ్‌కు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. తల్లి జియా ఖాలిదా మరణంతో పార్టీ పగ్గాలను అందుకున్న ఆయన.. తాజా ఎన్నికల్లో బీఎన్‌పీని విజయం దిశగా నడిపించారు. దీంతో రెండు దశాబ్దాల తర్వాత ఈ పార్టీ మళ్లీ అధికారంలోకి రానుంది.ఇదిలాఉండగా.. బీఎన్‌పీ విజయంతో భారత్-బంగ్లా బంధం మళ్లీ బలపడే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఈ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో సంబంధాలు లేకపోయినా.. దాన్నొక ప్రజాస్వామ్య పార్టీగా చూస్తోంది. ఆ పార్టీతో సంబంధాలు పునరుద్ధరించుకునే సంకేతాలు ఇటీవల కాలంలో కన్పిస్తున్నాయి. రహ్మాన్ తల్లి జియా ఖాలిదా ఆ మధ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా.. ప్రధాని మోదీ నాడు ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతుండంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు వచ్చిన సంగతి తెలిసిందే.

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం



గద్వాల: తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరపున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.




ఈ రోజు ఉచిత క్యూ లైన్ ద్వారా సాధారణ భక్తులతో కలిసి వెళుతున్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు??

# సిద్దిపేట క్రికెట్ స్టేడియం లో ట్రెస్మా ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించిన:మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



మారుతున్న కాలానుగుణంగా చిన్న వయస్సు లోనే అనారోగ్యం కు గురవుతున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియం లో ట్రెస్మా ప్రయివేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంచి ఆరోగ్యమే నెటి మన విజయమని అభివృద్ధి అని అన్నారు. చిన్న వయస్సు లోనే అనారోగ్యం గురవుతున్నామని,మనది మనకు తెలియని పరిస్థితి లో మనం ఉన్నామని చెప్పారు.. అలాంటి ఈ కాలం లో శారీరక, మానసిక ప్రశాంతత అవసరమని, అందుకు క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు.మన చదువు తోనే నాలడ్జ్ ను పెంపొందించుకోవాలన్నారు చదువు కావాలిఫికేషన్ కొరకు కాదు..నాలెడ్జ్ కొరకు చదువు కోవాలన్నారు.ఆన్ లైన్ గేమ్స్ కు, ఏఐ లాంటి యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న తనం నుండే వ్యాయామం క్రీడలు దినచర్య గా మార్చుకోవాలని అప్పుడే ఆరోగ్యం గా ఉంటామని చెప్పారు.ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి కీ నిదర్శనమని. ఉపాధ్యాయులు క్రీడలు ఆడుతూ విద్యార్థుల్లో చదువు తో పాటు ఆటలు పై ద్రుష్టి పెట్టడం మంచి పరిణామమని చెప్పారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెరగాలి

**రాయచోటి, ఫిబ్రవరి 13: (ఉదయం ప్రతినిధి)**




క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధిపై అవగాహన పెంచాలని శ్రీ సిటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల శివాలయం ఆవరణంలో క్యాన్సర్ వ్యాధిపై స్విమ్స్ ఆధ్వర్యంలో మోటకట్లలో శివ సాయి ఆలయం ఆవరణంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు . టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మోటకట్ల శ్రీ శివసాయి సర్వజన సంరక్షణ సమితి వ్యవస్థాపకులు పలవలి రామచంద్రారెడ్డి, పలవలి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు, సిబ్బందికి స్వర్గీయ పీవీ సుబ్బారెడ్డి, వాసుదేవమ్మల కుమారులు వెంకటనాధ రెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జగన్నాథరెడ్డిలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ఎ.సూర్యనారాయణ రెడ్డి, దేవపట్ల పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిరంజీవి రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకట్రమణారెడ్డి, పలవలి జగన్నాథరెడ్డి, సర్పంచ్ రాధిక, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, రేడియాలజిస్ట్ డాక్టర్ నిఖిల, గైనకాలజిస్టు డాక్టర్ మౌనిక, పింక్ బస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పిఆర్వో చంద్రమోహన్ పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీ సిటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డిద

# లోకనాథం నాయుడు విరాళం

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఫిబ్రవరి 13**




శ్రీకాళహస్తి వాస్తవ్యులు మాజీ ఆలయ బోర్డు సభ్యులు లోకా నాదం నాయుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఇరవై ఐదు వేలు విరాళంగా ఎ.ఈ.ఓ మోహన్ కు అందజేశారు.ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనం, స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు

# జిల్లా అందత్వా నివారణ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచితముగా అద్దాలు పంపిణీ చేసిన కంటి వైద్య నిపుణులు పి. షేక్షావలి

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



పాములపాడు:- రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము విద్యతోపాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత కల్పిస్తుందని ఆత్మకూరు కంటి వైద్యులు పి.షేక్షావలి అన్నారు. శుక్రవారము పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపీపీఎస్ పాఠశాలలలో, కొత్త బానకచర్ల జడ్పీహైస్కూల్లో, వేంపెంట జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈరోజు జిల్లా అంధత్వ నివారణ సంఘము ద్వారా వివిధ పాఠశాలలోని, వేంపెంటలో 16 మంది విద్యార్థులకు, భానుముక్కల-10 మంది విద్యార్థులకు, కొత్త బానకచర్ల పాఠశాల-4గురు విద్యార్థులకు అంతకు ముందు కంటి పరీక్షలు నిర్వహించినవారికి శుక్రవారము ఉచిత అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి కంటి వైద్య నిపుణులు పి.షేక్షావలి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు స్మార్ట్ ఫోనుకు బానిసలు అయ్యి కంటి చూపు పోగొట్టుకోవడానికి, మెంటల్లీ మానసిక ఒత్తిడికి గురై లేనిపోని అనారోగ్యాలకు కారణం అవుతున్నారన్నారు. కాబట్టి స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలని, నిరంతరంగా వాడకూడదని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు రోజువారి ఆహారంలో పోషక విలువలు మెండుగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, మరియు పాలు, గుడ్డు, కూరగాయలు, ఆకుకూరలు రోజు తీసుకోవాలని సూచించారు కళ్ళను జాగ్రత్తగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపెంట హెచ్ఎం-మొహమ్మద్ రఫీ భానుముక్కుల

హెచ్ఎంలు మనోహర్, శ్రీనివాసులు, కొత్త బానకచర్ల హెచ్ఎం- మక్బూల్ భాష, ఆయా పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన నారా లోకేష్

## శ్రీవారి లడ్డులో వినియోగించిన నెయ్యి ముమ్మాటికి కల్తీనే.

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన మాటను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు శుక్రవారం బద్వేల్ లో ఆయన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు సంబంధించి నిలిచిపోయిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేసి కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అండగా నిలిచిందని ఆయన తెలిపారు ఫీజు రియంబర్స్మెంట్ పై 1200 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు విడుదల చేసిందని వారు తెలియజేశారు. 2024--25 విద్యా సంవత్సరానికి గాను 1198 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు ఆయన చెప్పారు అదేవిధంగా రాష్ట్రం నందు బీసీ సంక్షేమ శాఖకు, మైనారిటీ సంక్షేమ శాఖల సంక్షేమం కొరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలలోనే 2,986 కోట్ల రూపాయలను విడుదల చేసి విద్యార్థులకు అండగా నిలిచిందని ఆయన చెప్పారు శ్రీవారి లడ్డు తయారీలో వినియోగించింది ముమ్మాటికి కల్తీ నెయ్యి ఆయన పేర్కొన్నారు.ఆధారాలతో సహా కూటమి ప్రభుత్వం వివరించినా వైసిపి తీరు మారలేదని విమర్శించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ప్రతి ఒక్కరిపై కలియుగ దైవం వెంకటేశ్వరుడు ప్రతీకారం తీర్చుకుంటారని చైర్మన్ స్పష్టం చేశారు

# నందిపల్లె లో లేగదూడల ప్రదర్శన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బద్వేల్ మండలం నందిపల్లి గ్రామంలో “లేగదూడల ప్రదర్శన “ కార్యక్రమం కడప జిల్లా కార్యనిర్వాహక అధికారి డా.తిమ్మారెడ్డి వారి అధ్యక్షతన నిర్వహించడమైనది.ఈ ప్రదర్శన నందు 65 లేగదూడలును. రైతులు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమం నందు డా!! తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు అని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన “లింగ నిర్ధారిత వీర్యం” (సెక్స్ సార్టెడ్ సెమిన్ - ఎస్ ఎస్ఎస్) ద్వారా పెయ్య దూడలు పొంది అధిక ఆదాయం పొందవచ్చని, ఇది ప్రతి పశువైద్యశాల నందు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. దూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు త్రాపించాలని రైతులను కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచాలకులు డా. నాగభూషణం మాట్లాడుతూ పశువులలో, దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత, పచ్చిమేత వల్ల ఉపయోగాలు, ఉపాధి హామీ ద్వారా గడ్డి పెంపకంపై విశదీకరించారు. చిన్నకేశంపల్లి పశు వైద్యాధికారి డా.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లేగదూడల పెంపకం గురించి వివరించారు. ఈ ప్రదర్శన నందు మన్యం శివారెడ్డి దూడకు మొదటి బహుమతి, సానపురెడ్డి మనోహర రెడ్డి దూడకు ద్వితీయ బహుమతి, పంగా రామసుబ్బమ్మ దూడకు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. ప్రదర్శనలో దూడలతో పాల్గొన్న ప్రతి రైతుకు బహుమతితో పాటు లివర్ టానిక్కు, మినరల్ బ్లాక్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఏ హెచ్ ఏ లు సుబ్బరాజు, ఉమామవేశ్వరరావు రామసుబ్బమ్మ, గంగాదేవి, గోపాలమిత్రలు వేణుగోపాల్, రమణ,మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.









# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!









వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!

చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది






**మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..**

కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.

కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..







బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం.బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..

బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్..

బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# నానబెట్టి తింటే సమస్యలు దూరం



డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసరమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..







సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.

మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.


షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?



ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లావాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్.. నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బ్రొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.



మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# మత్స్యగుండం శివరాత్రి జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయండి.



ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా (పాడేరు)

రి 13: అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం, మఠం గ్రామంలో వెలసిన మత్స్యగుండం శైవ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా, ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట చర్యలు చేపడుతున్నామని, ఈ ఉత్సవం నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కలిసి పని చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏప్రాజెక్ట్ అధికారి, తిరుమణి శ్రీపూజా ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి, ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్,ప్రజా ప్రతినిధులు, పాడేరు ఆర్డిఒ, డీఎల్పిఒ వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆమె జాతర ఏర్పాట్లపై కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతఈ మహోత్సవానికిభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, స్త్రీల స్థానగదులు ఏర్పాటు, మరియు రోడ్డు మరమ్మతులు, వినియోగం, విషయంలో రాజీ పడకూడదని ఆయా శాఖలను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, ఫైర్, విద్యుత్, రోడ్లు మరియు భవనాల శాఖలు పరస్పర సహకారంతో జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్డిఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, డీఎల్పిఒ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, హుకుంపేట సీఐ, ఎస్ఐ , తహసీల్దార్, ఎంపీడిఓ, ఆర్డబ్ల్యూఎస్ , ఎక్సైజ్, ఫైర్, ఆర్టిసి, అధికారులు ఆలయ కమిటీసభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడులో వీధి వీధినా విద్యుత్ కాంతులు.

ఉదయం న్యూస్ శిరివెళ్ల





మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వీధీవీధినా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప తెలియజేశారు.
శుక్రవారం గ్రామంలోని పలు వీదులు విద్యుత్ స్తంభాలు పర్యవేక్షించి ఎల్ ఇ డి బల్బులను అమర్చినట్లు సర్పంచ్ . మరియు గ్రామ నాయకులు వంకధార సుబ్బాసత్యనారాయణ. తెలియజేశారు.
గ్రామంలో సుమారు 20 కి పైగా స్తంభాలకు విద్యుత్ బల్బులు మరమ్మత్తులకు గురి కావడంతో వాటి స్థానంలో నూతన ఎల్ ఇ డి బల్బులను అమర్చమన్నారు.
కొన్ని విద్యుత్ స్తంభాలకు తీగలు పని చేయకపోవడం వల్ల నూతన విద్యుత్ బంతి కేబుల్ తీగలు అమర్చినట్లు డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు.
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని కోటపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు విద్యుత్ కాంతులకు కృషి చేసినట్లు సర్పంచ్ . గ్రామపంచాయతీ సెక్రెటరీ. మనోహర్ తెలియజేశారు.

## రంజాన్ నెలలో సహేరి సద్వినియోగం చేసుకోండి : పస్పిల్ మున్నా

ఆత్మకూరు ఉదయం న్యూస్



ఈనెల 18 వ తేదీ నుంచి ముస్లిం పవిత్ర రంజాన్ మాసం మొదలవుతుందని ఆత్మకూర్ పట్టణ ముస్లిం సోదరుల "సహేరి" (తెల్లవారుజామున తినే భోజనం) సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయం లో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ తరపున నిర్వహించే తెల్లవారుజామున (సహేరి) కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. షాబుద్దీన్ మాట్లాడుతూ ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వారు అల్లాహ్ సన్నిధిలో ఇప్పటికీ ఉచితంగా 9 సంవత్సరాలు సహేరి ఏర్పాటు చేశారని పదవ సంవత్సర సహేరి ఏర్పాటు కార్యక్రమానికి తను రావడం చాల ఆనందంగా ఉందని తెలిపారు. ఉపవాస దీక్షల వల్ల అల్లాహ్ సన్నిధిలో స్వర్గం పొందుతారని ప్రతిఒక్కరూ ఈ యొక్క నెలలో దానధర్మాలు చెయ్యాలని బీదవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఉపవాసం ఉండే వాళ్ళు తప్పకుండా తమ ఇంటి దగ్గరికి రావాలని అలాగే ఇంట్లో ఉండే వారి కోసం ఉచితంగా పార్సిల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 8522022080 నెంబర్ కి సంప్రదించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్
మున్నా,వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి ఆసిఫ్ బేగ్, ఖాజా హుస్సేన్,పాన్
మహమ్మద్, నాయబ్.సయ్యద్ అసదుల్లా,ఖాదర్ వలి పాల్గొన్నారు

## సముద్ర ముఖద్వారం ధ్వంసం ఘటనపై చర్యలు తీసుకోండి



బాపట్ల జిల్లాలో ఈపూరుపాలెం స్ట్రైట్ కట్ బాపట్ల--చీరాల సరిహద్దు సముద్రతీరంలో కలిసే ప్రదేశంలో ఏర్పడిన సహజ సముద్ర ముఖద్వారం (మొగ/పోగరు) మరియు దానికి ఆనుకుని ఉన్న ఇసుక రక్షణ దిబ్బలు (సాండ్ డ్యూన్స్) ను శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా సంస్థ, దాని యజమాని గల్లా రామచంద్రరావు, అలాగే గతంలో భాగస్వాములుగా వ్యవహరించిన బుర్ల వెంకటరావు, పద్మావతి ధ్వంసం చేసిన విషయాన్ని అత్యంత ప్రమాదకరంగా భావించి సదరు వ్యక్తులపై పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 లోని సెక్షన్ 5, 10 మరియు 19 ప్రకారం తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు ప్రారంభించవలసిందిగా కోరుతూ, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజెడ్ఎంఏ) పరిధిలోని అప్పటి జిల్లా స్థాయి కమిటీ (డీసీజెడ్ఎంసీ) అధికారులపై, అలాగే రెవెన్యూ, పంచాయతీ రాజ్, సాగునీటి, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, మత్స్య శాఖల అధికారుల బాధ్యతారాహిత్యం లేదా కుమ్మక్కు కావడం ద్వారా జరిగిన ఉల్లంఘనలకు సహకరించినందుకు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు ఒక కిలోమీటర్‌కు పైగా విస్తరించిన ధ్వంసమైన సముద్ర ముఖద్వారం మరియు ఇసుక రక్షణ దిబ్బలను, జ= మార్గదర్శకాలు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం, వాటి అసలు పర్యావరణ స్థితికి పునరుద్ధరించవలసిందిగా, ఇది సముద్ర పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధి రక్షణకు అత్యంత అవసరంగా భావించి జాతీయ మానవ హక్కుల కమిషన్,
న్యూ ఢిల్లీ వారికి సత్వరమే జోక్యం చేసుకోవాలని బాపట్ల జిల్లా వేటపాలెం నివాసి అయిన జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి దాఖలు చేసిన ఫిర్యాదుపై ఎన్.హెచ్.ఆర్.సి గురువారం స్పందించింది.
బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీఈమేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీచేసింది. సదరు ఫిర్యాదుపై 4 వారాలలోగా తగిన చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించింది. ఎన్.హెచ్.ఆర్.సి కార్యాలయం న్యాయవిభాగం సెక్షన్ ఆఫీసర్ పంకజ్ కుమార్ కయెన్ గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీచేశారు. ఈ సమస్యపై స్థానిక మత్స్యకారులు, వివిధ ప్రజా సంఘాలు, న్యాయవాదులు పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ రాజకీయ వత్తిళ్ళ కారణంగా ఈ సమస్య సద్దుమనిగిపోయింది. ఎన్.హెచ్.ఆర్.సి జోక్యంతో మత్స్యకారులకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాల్సిందే. ధ్వంసం చేసి పూడ్చి వేయబడిన బాపట్ల-చీరాల సరిహద్దు సముద్ర తీరంలోని సముద్రం ముఖద్వారం (సి మౌత్) పాత చిత్రంపూడ్చివేతను అడ్డుకున్న మత్స్యకారులు, ప్రజా సంఘాలు పాత చిత్రం

## 5000/- ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఉదయం న్యూస్



వేంపెంట గ్రామంలో తెలుగుదేశం మహిళా కార్యకర్త దండగల భూషమ్మ మృతి నివాళులు అర్పించి 5000/- ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ గారుపాములపాడు మండలం వేంపెంట గ్రామంలో తెలుగుదేశం మహిళా కార్యకర్త దండగల భూషమ్మ మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ గారు పూలదండ వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఆ కుటుంబానికి టేకూరి రామసుబ్బమ్మ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,బోనాల భాస్కర్,జనసేన శేషు,తాటిపాటి నాయుడు,మద్దూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళగడ్డ మండలం బత్తులూరు గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది.

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఈ సందర్భంగా నేషన్వల్ హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ఆపోజిట్ మార్గంలో వెళ్లకుండా చూసుకోవాలని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపకూడదని ట్రాక్టర్ డ్రైవర్లకు సూచనలు చేశారు. బత్తులూరు గ్రామంలో ఉన్న అన్ని ట్రాక్టర్లకు హైవే సిబ్బంది రేడియం స్టికర్ ను ట్రాక్టర్ వెనుక భాగాన అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మహేశ్వర్ రెడ్డి మరియు గ్రామంలో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు గ్రామ పాల్గొన్నారు.

# లోకనాథం నాయుడు విరాళం



ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఫిబ్రవరి 13

శ్రీకాళహస్తి వాస్తవ్యులు మాజీ ఆలయ బోర్డు సభ్యులు లోకా నాదం నాయుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఇరవై ఐదు వేలు విరాళంగా ఎ.ఈ.ఓ మోహన్ కు అందజేశారు. ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనం, స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు

# భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్.

సిరివెళ్ల (ఉదయం న్యూస్)





మహాశివరాత్రి పర్వదినాన పాదయాత్రలకు విస్తృతస్థాయిలో ఉచిత ప్రాథమిక వైద్య శిబిరాలు మరియు బట్టర్ మిల్క్, వాటర్ మిలన్ అందజేత. విశేష సేవలు అందిస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం మహా పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విష్ణుత స్థాయిలో ఉచిత మందుల పంపిణీ మరియు బటర్ మిల్క్, వాటర్ మిలన్ దాతల సహకారంతో దానాధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్గమధ్యంలోని కీలక ప్రాంతాలలో అందజేయడం జరుగుతుంది. భక్తులకు మినరల్ వాటర్ మరియు దాహం అలసట తగ్గించేలా బట్టర్ మిల్క్, వాటర్ మిలన్ అందజేస్తున్నారు. గత మూడు రోజులుగా నందికొట్కూరు తాలూకా పారుమంచాల చెక్ పోస్ట్ నందు కాలినడకన వెళ్లే భక్తులకుఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సేవా కార్యక్రమంలో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ సూర్య రత్నాల మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవా సభ్యులు పాల్గొంటున్నారు.

# పి జి ఆర్ ఎస్ వినతులు పరిస్కారంలో అధికారులు బాధ్యత వహించాలి.

జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ వెల్లడి


ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా (పాడేరు).ఫిబ్రవరి:12



ఐటిడిఏ మీటింగ్ హాలులో శుక్రవారం ఉదయం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో భాగంగా అధికారులను ఉద్దేశించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పలు చూచనలు చేసారు. పి జి ఆర్ ఎస్ వినతుల పరిస్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి. వినతులు బి యాండ్ ఎస్.ఎల్.ఎ.(సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ టైమ్ లైన్)కి వెళ్లడానికి వీల్లేదు. ఆలా లేకుండా చూసుకోవాలని.
వివిధ శాఖల, విభాగంలో అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడాలి. లేకుంటే చర్యలు తప్పదని అన్నారు. శాఖలలో ఎక్కువ పెండింగ్ ఉన్న అర్జీలు అధికారులు వెంటనే పరిస్కార దిశ గా ఆలోచన చెయ్యాలి. అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించుకోవాలని సూచించారు.
ప్రజా వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తున్న, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బంది పైన టీపీవో-6 కి ఛార్జ్ మెమోకు అర్హులవుతారని అన్నారు.
అర్జీదారుతో మాట్లాడి ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే ఎంపీడీవోస్ మండల తాసిల్దార్స్ పరిష్కరించలి. కలెక్టరేట్ వరకు రాకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపాలని చెప్పారు
ప్రొసీజరల్ లాప్స్ లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జేసీ ఇన్చార్జి, ఐటీ డిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా,అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్,డీఆర్వో అంబేద్కర్,ఇంచార్జి ఆర్డిఓ, స్పెషల్ డ్యూటీ కలెక్టర్, లోకేశ్వరరావు హాజరైన వివిధ శాఖల అధికారులు, సింబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు 500 కోట్లు కేటాయించాలి...

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షుడు కె. పి.వి .సుబ్బారావు...... ఆళ్లగడ్డ, ఫిబ్రవరి13,బ్రాహ్మణ సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు
500 కోట్లు కేటాయించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షుడుకె. పి. వి. సుబ్బారావు ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం బడ్జెట్ లోపాలకమండలి లేకపోయినా 345 కోట్లు కేటాయించారనిప్రస్తుతం పాలక మండలిఉన్నందువలన 500 కోట్లు కేటాయించాలని కోరారు. గతములో మాదిరిగా కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాలు, గరుడ పథకం మంజూరు చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బ్రాహ్మణులకు ఆర్థిక సహా కారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే కార్పొరేషన్ బి. సి. శాఖ నుశీడి దేవాదాయ శాఖకు మార్చాలని పేర్కొన్నారు. పాలక మండలి కూడా వెంటనే ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయంపై ఒక వినతి ఇవ్వాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వంపై బ్రాహ్మణులు చాలా ఆశలుపెట్టుకొన్నారని ధూపదీప నైవేద్యం తో పాటు దీని పైన కూడా దృష్టి పెట్టాలని నంద్యాల జిల్లా బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు కె. పి. వి. సుబ్బారావు కోరారు. గతములో కార్పొరేషన్ ద్వారా పెన్షన్ ఇచ్చేవారని దానిని కూడా అమలు చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు మేనిఫెస్టోలో పెట్టిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**ఉపాధ్యాయుల ఉద్యమానికి సిపిఐ మద్దతు**

**సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కార్యదర్శి మారుతి వరప్రసాద్ వెల్లడి**




**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 13 :**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజున స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ల వద్ద పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని 11వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిన 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయకపోవడం రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలో ఆందోళన నెలకొని ఉన్నది. పి ఆర్ సి కమిటీ చైర్మన్ గా డాక్టర్ మన్మోహన్ సింగ్ ని నియమించినప్పటికీ 2024 జూన్ లో ఆయన రాజీనామా చేయడం ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ ఏర్పాటు గురించి ఆలోచించకపోవడం ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లిప్త వైఖరిని తెలియజేస్తున్నదన్నారు. డి ఎ నాలుగు విడతల మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక్క విడత డి ఎ మాత్రమే మంజూరు చేసి చేతులు దులుపుకున్నారు ధరలకు అనుగుణంగా మధ్యంతర భృతిని మంజూరు చేయవలసి ఉన్నదని పిఆర్సి కమిటీని సత్వరం నియమించ వలసిఉందని అన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తమ మేనిఫెస్టోలో హామీలు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని సమీక్షించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేయవలసి ఉన్నదని అన్నారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు మరుసటి రోజు నుండే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన నాలుగు డి.ఎ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి స్టేట్ టీచర్స్ యూనియన్ ఫిబ్రవరి 25న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోయ శ్రీను, యువజన సంఘం నాయకులు రోడ్డ అంజిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రధాన శైవక్షేత్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని, తరలివచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రతా ఏర్పాట్లను కల్పిస్తూ.. పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం.. దేవాదాయ, రెవెన్యూ, పోలీసు శాఖల ద్వారా అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టిందనన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 - 246344) ఏర్పాటు : శైవ క్షేత్రాలకు వచ్చే భక్తులకు సమాచార, సహాయం నిమిత్తం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 21 మంది సిబ్బంది తో 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందని ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14-02-2026 తేదీ నుండి 16-02-2026 తేదీ వరకు.. 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి నివాళులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం, ఎగువపల్లె కాలనీకి చెందిన వాకమల్ల రమణయ్య అట్లూరు అటవీశాఖ చెక్ పోస్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. రమణయ్యకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి వారి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అరవ శ్రీనివాసల రెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య,మాచునూరు చెంచిరెడ్డి,కుంభగిరి రాజారెడ్డి,పోతిరెడ్డి కృష్ణారెడ్డి,జెసిబి సుబ్బారెడ్డి,ఎంపీటీసీ చిన్న , అయవారయ్య,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట

**రాయచోటి, ఫిబ్రవరి 13: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల లోని శ్రీ వెంకట శివ సాయి ఆలయంలో శుక్రవారం ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.. వేద పండితులు ప్రణవ కుమార శర్మ ఆధ్వర్యంలో బృంద సభ్యులు శివపార్వతులు, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, రాజరాజేశ్వరి దేవి, వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి, గంగమ్మ ఉత్సవమూర్తుల విగ్రహాలకు చలప్రతిష్ట చేశారు. సకల దేవతల సమూహంగా విరాజిల్లుతున్న మోటకట్ల శివ సాయి ఆలయంలో గతంలోనే మూలవిరాట్యులను ప్రతిష్ట చేశారు . ప్రతి రోజూ భక్తులు ఆలయానికి తరలివచ్చి భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు జరుపుకుంటూ ఉంటారు. ఈ మూల విరాట్యులకు ప్రతిరూపంగా సుందరమైన ఉత్సవమూర్తులకు ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపించారు. మూడు రోజులపాటు హోమాలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహాకుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి కుంబాభిషేకం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి తరించారు .తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కర్త స్వర్గీయ పివి సుబ్బారెడ్డి వాసుదేవమ్మల కుమారులు వెంకటనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్నాథరెడ్డి, జగన్నాథ రెడ్డి లు అన్నదాన కార్యక్రమం

పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ఉత్సవ మూర్తులకు కుంబాభిషేకం నిర్వహిస్తున్న పండితులు.

## బోధి పాఠశాలలో మహాశివరాత్రి ప్రీ సెలబ్రేషన్స్ వేడుకలు




**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 13 :**

పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో శుక్రవారం మహా శివరాత్రి ప్రీ సెలెబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా చిన్నపిల్లలు శివ, కుటుంబ వేషధారణలో దర్శనమిచ్చి అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. వారి వేషధారణ ఎంతో అందంగా ఉండి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదేవిధంగా అనేక మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు భక్తి గీతాలు, నృత్యాలు, స్కిట్లు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ప్రతి కార్యక్రమం భక్తి భావాన్ని ప్రతిబింబిస్తూ పండుగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెలియజేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను అభినందించారు. కరెస్పాండంట్ మహా శివరాత్రి పండుగ విశిష్టతను వివరించి, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు.అలాగే అనేక మంది తల్లిదండ్రులు విచ్చేసి కార్యక్రమాలను తిలకించి,

విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. వారి హాజరు వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. మొత్తం మీద ఈ వేడుకలు భక్తి, ఆనందం, ఉత్సాహాలతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# భగవంతుని సేవలో భక్తులు... భక్తుల సేవలు రెడ్ క్రాస్ సభ్యులు.

**ఆత్మకూరుఉదయం న్యూస్, ఫిబ్రవరి 13 :**




మండలం కొత్తపల్లి మండలం గ్రామీణ వైద్యుల సహకారంతో నంద్యాల రెడ్ క్రాస్ వారి సహకారంతో మహాశివరాత్రి శ్రీశైలం వెళ్లే పాదయాత్రలకు వివిధ రకాల రోగాలకు ఉచితంగా నాలుగు రోజులుగా మందుల పంపిణీ చేయడం జరిగింది ఇలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మరియు ఉగాదికి కూడా మా జిల్లా నుంచి శ్రీశైలం కి వెళ్లే భక్తులకు రెడ్ క్రాస్ నాయకుల సహకారంతో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని రెడ్ క్రాస్ సభ్యులందరూ మరియు ఆర్ఎంపి పి ఎం పి సభ్యులు అందరూ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల ప్రసిడెంట్ చింతలయ్య ఆత్మకూర్.

ఆత్మకూర్ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రెడ్ క్రాస్ చైర్మన్ రాము, వైస్ చైర్మన్ మగ్బుల్ బాషా,తీఎజూ సెక్రెటరీ హిదియాతుల,సెక్రటరీ గోపాలకృష్ణ.జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు. ట్రెజరీ నాగేశ్వరరావు. మరియు చిరంజీవి,చిన్న శివయ్య, శ్రీకాంత్, రమణ,,లింగస్వామి, శీను, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, విక్రమ్, దౌలత్ సింహ, ఒంకర ఆచారి, ఖాయిమ్, శివ శంకర్ రెడ్డి, కిరణ్, మల్లికార్జున,నాగేష్, అలీబాషా, వరప్రసాద్, మూర్తుజవలి,అశోక్, జనార్ధన్, ఫరూక్ బాషా,విజయ్, ఉస్మాన్ బాషా, సేవా సంకల్పంతో మెడిసిన్ ఇచ్చిన వారు. ఆత్మకూరు, కొత్తపల్లి, మండలం, తీఎజూ,జూఎజూ, అతీఎం, ఢ మెడికల్స్ వారికీ ఆత్మకూరు సబ్ బ్రాంచ్ చైర్మన్ నేను. వెంకటేశ్వర్లు ప్రతి ఒక్కరికి పేరు.. పేరునా....నా మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడంమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు.

## పేద విద్యార్థులకు వరంగా రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల -- లోకేష్ అన్నకు కృతజ్ఞత ర్యాలీ మరియు పాలాభిషేకం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నీ ఫంక్షన్ హాల్ నుండి పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించబడింది.రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులకు వరంగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర ఐటీ ఢ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి థాంక్యూ లోకేష్ అన్న అంటూ విద్యార్థులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, గ్రామ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత పై అవగాహన భాష్యం స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో భాష్యం స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాలతో ప్రిన్సిపాల్ బుట్టా నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం సోమప్ప సర్కిల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు... టౌన్ ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి ట్రాఫిక్ నిబంధనలో భాగంగా సీట్ బెల్టు జీబ్రా క్రాసింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలైన విషయాలను గురించి తెలియజేశారు. పిల్లలు బైకులు నడపరాదని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్ తొలితరం న్యూస్ రీడర్ సరళా మహేశ్వరి కన్నుమూత

హైదరాబాద్:భారత టెలివిజన్ రంగంలో సుపరిచితమైన ముఖం, దూరదర్శన్ సీనియర్ న్యూస్ యాంకర్ సరళా మహేశ్వరి (71) కన్నుమూశారు. ఆమె మృతి పట్ల దూరదర్శన్ నేషనల్ చానల్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆమె సౌమ్యమైన స్వరం, స్పష్టమైన ఉచ్చారణ, వార్తలను హుందాగా అందించే తీరుతో భారతీయ వార్తా ప్రపంచంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని నివాళి అర్పించింది. "దూరదర్శన్ కుటుంబం తరపున సరళా మహేశ్వరికి హృదయపూర్వక నివాళులు. ఆమె తన సరళత, హుందాతనంతో వీక్షకులలో చెరగని ముద్ర వేశారు" అని డీడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సరళాతో కలిసి పనిచేసిన సీనియర్ యాంకర్ షమ్మీ నారంగ్ కూడా ఆమె మృతిపై విచారం వ్యక్తం చేశారు. "సరళా సౌజన్యానికి, మర్యాదకు ప్రతిరూపం. అపారమైన భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తి" అని ఆయన పేర్కొన్నారు. ఆమె మృతితో టెలివిజన్ జర్నలిజంలో ఒక స్వర్ణయుగం ముగిసిందని మహిళా కాంగ్రెస్ అభివర్ణించింది. ఢిల్లీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్న సమయంలో, 1976లో సరళా మహేశ్వరి దూరదర్శన్‌లో న్యూస్ అనౌన్సర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. భారత టెలివిజన్ రంగంలో లైవ్‌లో వార్తలు చదివిన తొలితరం యాంకర్లలో ఆమె ఒకరు. 1984 వరకు డీడీలో పనిచేసి, ఆ తర్వాత యూకే వెళ్లి 1986 వరకు బీబీసీలో న్యూస్ రీడర్‌గా సేవలందించారు. 1988లో తిరిగి భారత్‌కు వచ్చి మళ్లీ దూరదర్శన్‌లో చేరారు. బ్లాక్ అండ్ వైట్, తొలితరం కలర్ టీవీల కాలంలో తన ప్రశాంతమైన, హుందా శైలితో ఆమె ప్రతి ఇంట్లోనూ సుపరిచితమైన, విశ్వసనీయమైన యాంకర్‌గా నిలిచారు.

## మాదాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

**నిర్మాణాలు కూల్చివేస్తుండగా అడ్డుకున్న స్థానికులు**

హైదరాబాద్:హైదరాబాద్‌లోని మాదాపూర్ ఖానామెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 55లో రోడ్డుపై ఉన్న దుకాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇక్కడి అర్ధనారీశ్వర ఆలయం సమీపంలోని నిర్మాణాలను కూల్చివేస్తుండగా ఆలయ కమిటీ సభ్యులు, పుజారులు, స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నిర్మాణాలపై స్టేటస్ కో ఉందని అయినప్పటికీ హైడ్రా అధికారులు కూల్చివేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని బాధితులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా, అనుమతులు లేకుండా భవనాలు, షెడ్డు నిర్మించారని ఆరోపిస్తూ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ప్రభుత్వ భూమిలో రోడ్డు పక్కన అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేశారని, అవి అక్రమ నిర్మాణాలని హైడ్రా అధికారులు చెబుతున్నారు.

## రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా

**కొత్తగా 114 విమానాల కొనుగోలుకు సన్నద్ధం**

న్యూఢిలీ: త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్వైజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. అదే విధంగా కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి లభించింది. వైభవ్ యాంటీ ట్యాంక్ మైన్స్, పీ-8ఐ విమానాల వంటి కీలక ఆయుధాలకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరికొన్ని రోజుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్న వేళ ఈ డీల్‌కు డీఏసీ అమోదం తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రఫేల్ విమానాలను భారత్‌లోనే తయారు చేసే విధంగా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విమానాల విడిభాగాల తయారీ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్‌తో భారత్ చర్చలు జరపనుంది. ఫ్రాన్స్‌తో ఈ ఒప్పందం కుదిరితే భారత వైమానిక దళంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 150కు చేరుకుంటుంది. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి.కాంబాట్ క్షిపణుల ద్వారా సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చని రక్షణశాఖ తెలిపింది. గగనతలంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించేందుకు ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన విభవ్ యాంటీ- ట్యాంక్ మైన్లు శత్రువుల యుద్ధ ట్యాంకర్‌లను సులభంగా అడ్డుకుంటాయని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ౦-72 ట్యాంకులు, ఆర్మోర్డ్ రికవరీ వెహికల్స్, ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికల్స్‌లను పూర్తిగా మరమ్మతు చేసి, వాటి జీవితకాలాన్ని పెంచుతామని రక్షణశాఖ తెలిపింది. సముద్ర జలాల్లో జలాంతర్గాములను పసిగట్టడంలో పీ-8ఐ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమైనదని రక్షణశాఖ స్పష్టం చేసింది. భారత నావిక దళానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించింది. నౌకాదళ అవసరాల కోసం 4 మెగావాట్ల సామర్థ్యం గల మెరైన్ గ్యాస్ టర్బైన్ ఆధారిత జనరేటర్లను స్వదేశీ పరిజ్ఞాతంతో తయారు చేయనున్నట్లు వెల్లడించింది. సముద్ర నిఘా సామర్థ్యాన్ని పెంచేందుకు డోర్నియర్ విమానాలకు ఎలక్ట్రో-ఆప్టికల్ లేదా ఇన్‌ఫ్రా-రెడ్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు రక్షణశాఖ తెలిపింది.రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గతేడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను ఇక్కడే తయారు చేస్తారు.

# ప్రభుత్వ కొత్త ఆరోగ్య పథకం

**అపరిమిత వైద్య సేవలు అందేలా పథకం**

**ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో సీఎస్ వెల్లడి**




హైదరాబాద్: రాష్ట్రంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని పది రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఉద్యోగులు తమ మూల వేతనంలో ఒకటిన్నర శాతం చందా ఇస్తే అంతే మొత్తంలో ప్రభుత్వం వాటాగా ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది.ఉద్యోగులు, పెన్షనర్లు, వారి డిపెండెంట్లకు నగదు రహిత అపరిమిత వైద్య సేవలు అందేలా కొత్త ఈహెచ్‌ఎస్ పథకం ఉంటుందని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. పోలీస్ శాఖకు ఆరోగ్య భద్రత, ఎక్సైజ్ శాఖ సహాయత పథకాలను కూడా ఈహెచ్?ఎస్?లో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. ఏటా ఉద్యోగులు, పెన్షనర్ల చందా రూ.528 కోట్లు కానుండగా ప్రభుత్వం రూ.528 కోట్ల రూపాయలు ఇవ్వనుంది. నూతన ఈహెచ్‌ఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి డిపెండెంట్లు 12 లక్షల 84వేల ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్?లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్‌ఎస్ వర్తింప చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చునని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఈహెచ్?ఎస్? వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామని తెలిపారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.ప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సేవలను ఉచితంగా అందించినప్పటికీ అవి నామమాత్రంగా ఉంటున్నాయి. ప్రైవేట్? హాస్పిటళ్లకు బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగుల కార్డులు ఆసుపత్రుల్లో సరిగా చెల్లుబాటు కావడం లేదు. మొదట బిల్లులు చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు అప్లై చేసుకున్నా బిల్లుల్లో సగం మొత్తం కూడా తిరిగి రావడం లేదు. నూతనంగా అమలు అయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటిన్నర శాతం డబ్బు భాగస్వామ్యంతో నూతన మార్గదర్శకాలు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే నెలకు రూ.750 వరకు నూతన పథకంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని సమాచారం. తొలుత ఈ పథకాన్ని బీమా విధానంలో అమలు చేయాలనుకున్నా తరువాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కొనసాగనుందని సమాచారం.

# బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

**కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం**

**299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు**



న్యూఢిల్లీ: ఏడాదికి పైగా తీవ్ర రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ లో ఈరోజు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఏడాదిన్నర క్రితం షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. అప్పటి నుంచి ఆ దేశ పాలనను మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. మహమ్మద్ యూనస్ ఢాకాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల తర్వాత బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1,981 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సుమారు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో, ఆ పార్టీ లేకుండానే తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీ కూటమి మధ్య ఉంది. షేక్ హసీనా ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఆ దేశంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు పలువురు హిందువులను దారుణంగా హత్య చేశారు. ఈ ఎన్నికల్లో జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువులపై దాడులు మరింత పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సీఎం

**2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు**

**అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు**

**నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది**

**ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా**

**నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు**

**కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్?ట్యాపింగ్ కేసు సీబీఐకి**

**నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు**

**దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ: 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజ కవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. దిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్?లో తెలంగాణకు బుల్లెట్? ట్రైన్? ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్? నగరాన్ని బుల్లెట్? ట్రైన్? హబ్?గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్?సిటీ, ఎయిర్?పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్?ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్?రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్? పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్?ను కిషన్?రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్?ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్?ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్?ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్? ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్?కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్? కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆర్‌ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

# ఎవరికి ఎన్ని స్థానాలు?

**ఫలితాలపై అభ్యర్థులలో ఉత్కంఠ**

**ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు**

**ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు**

**నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు**

**ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ**

**ఉదయం 8 గంటల నుంచి జరగనున్న లెక్కింపు**

హైదరాబాద్: మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు నేడు వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్?ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు. 46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్?లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్‌ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్? ఎన్నికల పోలింగ్ పూర్తయిందని ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తమకు ఎన్ని ఓట్లు పడ్డాయోనని అంచనా వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలు ఈ పురపాలక ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించాయి. ఇప్పుడు వెలవడనున్న ఫలితాలపై అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. తమ అభ్యర్థుల గెలుపు, ఓటములు ఎలా ఉండబోతున్నయి? అసలు ఓట్లు ఎన్ని పడ్డాయి. మెజార్టీ ఎంత వస్తుంది? అనే ప్రశ్నలలో మునిగి తేలుతున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పడిన ఓట్లు, ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో కాలనీల వారీగా ఎవరెవరు ఓట్లు తమకు వేశారోనని పలు విశ్లేషణలు చేసుకుంటున్నారు. పోలింగ్ సరళిని పార్టీల నాయకత్వాలకు వివరిస్తున్నారు. ఇప్పటికే కొందరు ఎగ్జిట్ పోల్స్ అంటూ కొన్ని మున్సిపాలిటీల్లో ఎవరికి ఎన్ని స్థానాలు వస్తాయి? ఎవరు మున్సిపల్? ఛైర్మన్?లను గెలుచుకోనున్నారో? అనే విషయాలను అంచనా వేసి చెబుతున్నారు. అనుకూలంగా ఉండే సర్వేలకు తెగ ఆనందపడిపోతున్నారు. ప్రతికూలంగా ఉంటే మీ సర్వే తప్పు అని కొట్టి పారేస్తున్నారు.మరోవైపు మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. సంబంధిత కౌన్సిలర్ స్థానాలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ క్రమంలో పోలింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 10వ తేదీన 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో దుమారం చెలరేగింది. ఆ వెంటనే బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్? నాయకుల బెదిరింపుల వల్లే మహదేవప్ప చనిపోయారని ఆరోపణలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బీజేపీ చీఫ్ రామచందర్?రావు దీనిని కాంగ్రెస్ చేసిన హత్యనే అని ఆరోపించారు. ఆ వెంటనే

పరిస్థితిని గమనించిన ఎన్నికల అధికారులు వార్డులో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మక్తల్?లో మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అసలు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 16వ తేదీన ఉంటుందా?

ఉండదా? అనే విషయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.మక్తల్ 6వ వార్డు తప్ప బుధవారం మిగతా 15 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్టేట్? ఎలక్షన్? కమిషనర్? నిబంధనల ప్రకారం బుధవారం 15 వార్డులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణంగానే ఈ నెల 13న కొనసాగనుంది. లెక్కింపు అనంతరం ప్రధాన రాజకీయ పార్టీల బలబలాలు బయటపడనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఫలితాల రోజు అంటే ఫిబ్రవరి 13న మూడు అంచెలతో పోలీసుల భద్రత మరింత కట్టుదిట్టంగా, పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం.6వ వార్డు ఎన్నిక, ఫలితం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో కీలకం అయితే చందాపూర్, తిరుమలాపూర్ గ్రామ ఓటర్లతో పాటు బరిలో నిలిచే అభ్యర్థుల ఖర్చు అమాంతం రెట్టింపు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ఎక్స్ అఫీషియో ఓటర్ల (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు) నమోదు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎంపిక ఇంతకు ముందు ప్రకటించిన తేదీల ప్రకారం జరుగుతాయా? లేదా అని అన్ని పార్టీల రాజకీయ నాయకుల్లో సందేహం నెలకొంది. మక్తల్?లో మరణించిన ఘటనపై మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి స్పందించారు. 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మహదేవప్పకు తానెప్పుడూ ఫోన్ చేయలేదని, ఏమైనా సందేహం ఉంటే కాల్ డేటా కూడా పరిశీలించాలని కోరారు. తనపై వస్తున్న ఆరోపణలు రుజువైతే దేనికైనా సిద్ధమని ఆయన తేల్చి చెప్పారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ తర్వాత అసలు కారణాలు తెలుస్తాయన్న మంత్రి, ఎన్నికల భయంతో మహదేవప్ప చనిపోయారని కుటుంబసభ్యుల అభిప్రాయంగా తెలిసిందని, అది కూడా పూర్తిగా నివృత్తి కావాలని చెప్పారు.

ఉదయం న్యూస్



# ఆగండ్రా బాబూ..



టాలీవుడ్‌లో ఈ తరంలో కుటుంబ ప్రేక్షకుల నాడిని పట్టుకున్న దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టి 'పటాస్'తో దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఆయన ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుసగా తొమ్మిది విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌లో తనదైన మార్క్ చూపిస్తూ ప్రేక్షకులను నవ్విస్తూ మెప్పించే ఆయన ప్రయాణం ' మన శంకర వరప్రసాద్ గారు ' వరకు విజయవంతంగా కొనసాగింది. 2025, 2026 సంక్రాంతి సీజన్లలో వరుసగా రూ.300 కోట్ల స్థాయి సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అనిల్ రావిపూడి పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగిపోతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో లెజెండరీ డైరెక్టర్లయిన జంధ్యాల, ఈవీవీ సత్యనారాయణలు లేని లోటును ఈ తరంలో అనిల్ రావిపూడి తీరుస్తున్నారని ఆడియన్స్ చెబుతున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అంటే అనిల్ రావిపూడి బ్రాండ్ అనే స్థాయికి ఆయన చేరుకున్నారు.

ఇలాంటి నేపథ్యంలో ఆయన నెక్ట్స్ సినిమా ఏంటనే ఆసక్తి సహజంగానే ఏర్పడింది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో అనిల్ రావిపూడి నెక్ట్స్ ప్రాజెక్ట్‌పై రకరకాల పుకార్లు చక్కర్లు కొట్టాయి. హీరో ఎవరు, కథేంటి, టైటిల్ ఏంటి, హీరోయిన్ ఎవరు అన్నది మాత్రమే కాదు... విడుదల తేదీ, ఓటీటీ డీల్స్ వరకూ కథలు ప్రచారంలోకి వచ్చాయి. చిరంజీవి, వెంకటేష్, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ ఇలా స్టార్ హీరోలందరి పేర్లు వినిపించాయి. ఈ రూమర్లన్నింటికీ తాజాగా అనిల్ రావిపూడి తనదైన సెటైరికల్ స్టైల్‌లో చెక్ పెట్టారు.

# చారిత్రక యోధుడిగా



పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ ఎపిక్ స్వయంభు టీజర్ బుధవారం విడుదలైంది. యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ఈ చిత్రంలో క్రీస్తు శకం 985 కాలానికి చెందిన యోధుడిగా దర్శనమివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన సెట్స్, యుద్ధ వాతావరణం, గుర్రాలపై దూసుకెళ్తున్న సైనిక దళాలు, కత్తి యుద్ధాలతో టీజర్ మొత్తం ఒక విజువల్ స్పెక్టకిల్‌లా కనిపిస్తోంది. 3ఐ ఫార్మాట్‌లో సిద్ధమైన ఈ టీజర్‌లో యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా నిఖిల్ మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యుద్ధ విన్యాసాలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ ప్రాజెక్ట్‌కు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతోంది. హీరోయిన్‌లుగా సంయుక్త మీనన్, నభా నటేష్ నటిస్తున్నారు. సంయుక్త యోధురాలిగా కనిపిస్తుండగా, నభా పటేల్ రాణి పాత్రలో కనువిందు చేస్తోంది. సంగీతాన్ని 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ అందిస్తుండగా, విజువల్స్ బాధ్యతలను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ నిర్వహిస్తున్నారు. టీజర్‌లో వినిపించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యుద్ధ వాతావరణాన్ని మరింత బలంగా నిలబెట్టింది. 'స్వయంభు' కోసం నిఖిల్ శారీరకంగా, మానసికంగా ప్రత్యేకంగా సిద్ధమయ్యారు.

కత్తిసాము, గుర్రపు స్వారీ, విలువిద్య వంటి యుద్ధ విద్యల్లో నెలల తరబడి శిక్షణ తీసుకుని పాత్రలో పూర్తిగా లీనమైనట్లు కనిపిస్తోంది.

భారీ బడ్జెట్‌తో, హాలీవుడ్ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. 'స్వయంభు' నిఖిల్ కెరీర్ కీలక మలుపుగా మారనుందన్న అంచనాలు ఉన్నాయి. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్, ఆ తర్వాత వచ్చిన 'స్పై', '18 పేజెస్', 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' చిత్రాలతో ఆశించిన స్థాయి విజయాన్ని


# కారణం అదే



టాలీవుడ్‌లో కామెడీకి కొత్త భాష నేర్పిన దర్శకుల్లో కె.వి. అనుదీప్ ఒకరు. సహజమైన హాస్యం, సాధారణ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలు, యువతను ఆకట్టుకునే కథన శైలితో ఆయన సినిమాలు ప్రత్యేకంగా నిలుస్తాయి. ముఖ్యంగా 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు నవ్వుల పండుగను అందించిన అనుదీప్, కామెడీ చిత్రాలకు ఓ కొత్త ట్రెండ్‌ను సెట్ చేశారు. ఇప్పుడు అదే ఎనర్జీతో పూర్తిగా కొత్త కథనంతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అనుదీప్ తాజా చిత్రం ' ఫంకీ '. మాస్ కా దాస్‌గా గుర్తింపు పొందిన విశ్వక్ సేన్ హీరోగా నటిస్తుండగా, హీరోయిన్‌గా కయాదు లోహర్ కనిపించనున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తున్నారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ట్రైలర్ చూసిన కొందరు 'ఫంకీ'ని 'జాతిరత్నాలు'తో పోలుస్తున్నప్పటికీ, దర్శకుడు అనుదీప్ మాత్రం ఇది పూర్తిగా భిన్నమైన సినిమా అని చెబుతున్నారు. లవ్ స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ సమతుల్యంగా ఉండేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఆయన చెబుతున్నారు. ప్రతి వర్గం ప్రేక్షకుడికి కనెక్ట్ అయ్యే సన్నివేశాలు ఇందులో ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు.

ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో అనుదీప్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన సినిమాల్లో కామెడీ ఎక్కువగా ఉండి లాజిక్ ఉండదు అనుకోవడం పొరపాటేనని, ప్రతి సన్నివేశానికి బలమైన కారణం ఉంటుందని చెప్పారు. 'ఫంకీ' కథ రాసుకున్నప్పుడే విశ్వక్ సేన్ అయితేనే బాగుంటుందని అనిపించిందని, 'ఈ నగరానికి ఏమైంది'లో ఆయన కామెడీ టైమింగ్ తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఈ సినిమాలో విశ్వక్ సేన్ దర్శకుడిగా కనిపిస్తూ ప్రత్యేకంగా అలరిస్తారని చెప్పారు.

# బేబీ బంప్





తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో తన ప్రతిభతో ప్రేక్షకులను అలరించిన పూర్ణ, 2022లో దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త షాహిద్ ఆసిఫ్ అలీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి ఇప్పటికే హమ్దాన్ అనే బాబు ఉన్నాడు. ఇప్పుడు రెండో బిడ్డ రాక కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

ఇటీవల జరిగిన సీమంతం వేడుకలో పూర్ణ లైట్ పింక్ కలర్ గౌనులో మెరిసిపోయింది. అయితే ఆ గౌనుకి ఒక అందమైన ప్రేమ కథ ఉంది. తన భర్త మొదటిసారి "ఐ లవ్ యూ" అని చెప్పిన రోజు అదే గౌనును బహుమతిగా ఇచ్చాడట. ఆ జ్ఞాపకాన్ని ఇన్నాళ్లూ అల్మరాలో దాచుకున్నానని, ఇప్పుడు తన మాతృత్వ వేడుకలో మళ్లీ ఆ గౌనును ధరించడం ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చింది. "ఈ రోజు ఆ గౌను కూడా నా ఆనందంలో భాగమై నవ్వింది" అని చెప్పడం అభిమానులను హత్తుకుంది.


ఈ వేడుకను తన భర్త మరింత ప్రత్యేకంగా మార్చాడని పూర్ణ కృతజ్ఞతలు తెలిపింది. తన జీవితంలో భర్త చూపుతున్న ప్రేమ, పిల్లల వల్ల కలిగే ఆనందం ఈ రోజును ఒక కలలా మార్చాయని పేర్కొంది.

# గ్రీన్ సిగ్నల్



జాతీయ ఉత్తమ నటుడు ప్రకాశ్ రాజ్ హిందీ సినిమా 'దృశ్యం3' కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అజయ్ దేవ్‌గన్, టబు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా షూటింగ్ మొదలైన కొద్దిరోజులకే ప్రకాశ్ రాజ్ ఎంట్రీ ఇవ్వడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే డిసెంబర్ లో 'దృశ్యం 3' నుండి అక్షయ్ ఖన్నా వైదొలగారు. 'ధురంధర్' సినిమా విడుదలకు ఒక్క రోజు ముందు ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించారు. దీనికి ముందు పలుమార్లు అక్షయ్ ఖన్నాతో 'దృశ్యం 3' లోని పాత్రకు సంబంధించి చర్చలు జరిపామని, అక్షయ్ ఖన్నా విగ్గు లేకుండా నటించడానికి అంగీకరించలేదని, దర్శకుడు ఆయన్ని ఒప్పించే ప్రయత్నం చేసినా, పక్కనున్న వారు పడనివ్వలేదని నిర్మాత వాపోయారు. 'దృశ్యం 2' సినిమాలో బట్టతలతోనే అక్షయ్ ఖన్నా నటించారు. అయితే 'దృశ్యం 3' విషయానికి వచ్చే సరికీ ఆయన తన పాత్ర రూపురేఖల విషయంలో పట్టుబట్టినట్టు తెలుస్తోంది. దర్శకుడు అభిషేక్ పాఠక్ 'విగ్గు పెట్టుకుంటే పాత్ర కంటిన్యూటీ దెబ్బ తింటుందని, విగ్గు లేకుండానే నటించాల'ని ఒత్తిడి చేశారని, అందుకే అక్షయ్ ఖన్నా సినిమా నుండి తప్పుకున్నారని అంటున్నారు. ఇప్పుడీ సినిమాలోకి ప్రకాశ్ రాజ్ ఎంట్రీ ఇవ్వడంతో అక్షయ్ ఖన్నా పాత్రనే ఆయన చేస్తున్నారనే ప్రచారం జరిగింది. అయితే దానికి కూడా ప్రకాశ్ రాజ్ వివరణ ఇచ్చారు. 'దృశ్యం 3'లో తాను నటిస్తున్నానని, అయితే ఎవరి స్థానాన్నో తాను భర్తీ చేయడం లేదని స్పష్టం చేశారు.

మలయాళంలో మోహన్ లాల్ నటించిన 'దృశ్యం', 'దృశ్యం 2' చిత్రాలు వివిధ భాషల్లో రీమేక్ అయ్యాయి. 'దృశ్యం 3' విషయానికి వచ్చే సరికీ మలయాళ మాతృకతో సంబంధం లేకుండా అజయ్ దేవ్‌గన్ తన టీమ్‌తో సొంతంగా దీన్ని మొదలు పెట్టారు. మోహన్ లాల్ నటిస్తున్న మలయాళ 'దృశ్యం 3' ఏప్రిల్ 2న విడుదల కాబోతుండగా, అజయ్ దేవ్‌గన్ హిందీ 'దృశ్యం 3' అక్టోబర్ 2న విడుదల కానుంది. మరి ఈ రెండు సినిమాలకు ఎలాంటి విజయం లభిస్తుందో వేచి చూడాలి.




# ఫామ్‌లోకి







అక్కినేని వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సుమంత్.. తనదైన శైలిలో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. గత ఏడాది 'అనగనగా' చిత్రంతో ఓటీటీలో మంచి విజయాన్ని అందుకున్న ఆయన, ఇప్పుడు థియేటర్లలో తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన ' మహేంద్రగిరి వారాహి ' అనే సోషియో ఫాంటసీ డివోషనల్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. అయితే సినిమా గురించి వినిపిస్తున్న వార్తలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

'మహేంద్రగిరి వారాహి' చిత్రానికి సంతోష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈయన ఇంతకముందు సుమంత్ తో 'సుబ్రహ్మణ్యపురం' అనే సినిమా రూపొందించారు. ఇప్పుడు భారీ బడ్జెట్ తో డివోషనల్ టచ్‌తో థ్రిల్లర్ సినిమా చేస్తున్నారు. ఇందులో మాళవిక నాయర్, మీనాక్షి గోస్వామి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'రంగమార్తాండ' నిర్మాత మధు కాలిపు రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూర్చారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఇటీవల సుమంత్ బర్త్ డే సందర్భంగా ఓ చిన్న గ్లింప్స్ రిలీజ్ చేసారు.ఈ డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌లో కీర్తి సురేష్, సిద్ధూ జొన్నలగడ్డ అతిథి పాత్రల్లో అలరించబోతున్నారనే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు

# అన్ ప్రొఫెషనల్



డాన్ సినిమాకు బాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మొదట అమితాబ్‌తో రూపొందిన డాన్ చిత్రం హిందీ పరిశ్రమలో పెను సంచలనమే సృష్టించింది. కల్ట్ క్లాసిక్‌గా చరిత్రలో నిలిచిపోయింది. కాలగమనంలో 2006లో షారుఖ్ ఖాన్ హీరోగా ఈ సినిమాను తిరిగి రిమేక్ చేసి పెద్ద విజయాన్నిదక్కించుకున్నారు. ఆపై 2011లో దానికి సీక్వెల్ సైతం వచ్చింది. అయితే దీనికి కొనసాగింపుగా ఓ పుష్కరం తర్వాత రణవీర్ సింగ్ హీరోగా డాన్ 3 సినిమాను 2023లోనే ఎనౌన్స్ చేశారు. ఫరాన్ అక్తర్ దర్శకత్వంలో ఎక్సెల్ ఎంటర్ టైన్మెంట్స్ అధినేత రితేష్ సిద్వానీ ఈ సినిమాకు నిర్మాత.

ఇదిలాఉంటే.. కొద్ది రోజుల క్రితం ఈ సినిమా నుంచి రణవీర్ తప్పుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తాజాగా రణవీర్ మూవీ నుంచి తప్పుకోవటంపై డాన్ 3 మేకర్స్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. రణవీర్ తప్పుకోవడం వల్ల తమకు 40 కోట్ల లాస్ అంటూ బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో పాటు అమీర్ ఖాన్ కీలకంగా ఉన్న ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ముందు పంచాయితీ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే మేకర్స్ చెప్పిన దాని ప్రకారం.. డాన్ 3 చిత్రీకరణ కోసం పర్సనల్‌గా 28 మంది స్టాఫ్, ఏడు వానిటీ వ్యాన్స్, ఓ డీజె ట్రూప్ ప్రతిరోజు తనకు అందుబాటులో ఉండాలని రణవీర్ కోరారన్నారు. అందుకు తాము అంగీకరించి పలువురు టెక్నీషియన్స్‌కు అడ్వాన్సులు ఇచ్చి చిత్రీకరణకు సిద్ధం అవుతున్న సమయంలో అతను సినిమా నుంచి సడన్‌గా తప్పుకున్నట్లు తెలిపారు. దీనివల్ల తమకు భారీగా ఆర్థిక నష్టం ఏర్పడిందన్నారు. రణవీర్ అన్ ప్రొఫెషనల్‌గా అతని కోరికలన్నింటిని తమపై రుద్దాలని ప్రయత్నించినట్లు చెప్పారు. అయితే రణవీర్ టీమ్ మాత్రం.. తమ హీరో డాన్ 3 సినిమా కోసం రెండేళ్ల పాటు వెయిట్ చేశాడని.. ఫరాన్ అక్తర్ బౌండ్ స్క్రిప్ట్ సిద్ధం చేయకుండా, నటుడిగా సినిమాలు చేస్తూ తమ హీరో సమయాన్ని వృధా చేశాడని అంటున్నారు. అందువల్లే రణవీర్ డాన్ 3 నుంచి తప్పుకున్నాడన్నారు. అనంతరం ఈ సినిమా కోసం ఫరాన్.. హృతిక్‌తో సంప్రదింపులు కూడా జరిపాడని.. కానీ ఎప్పుడయితే ధురంధర్ సినిమా సంచలన విజయం సాధించిందో అప్పటి నుంచి రణవీర్ క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు అనవసరమైన వివాదాన్ని మేకర్స్ సృష్టించినట్లు చెబుతున్నారు. మరి బాలీవుడ్ పెద్దలు ఈ వివాదాన్ని తీరుస్తారా లేక రణవీర్‌పై లీగల్‌గా ప్రొసీడ్ అవుతారా అనే చర్చ ఇప్పుడు నడుస్తోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.